# మహాత్మునికి డల్లాస్ ప్రవాసుల నివాళి

జాతిపిత వర్ధంతిని పురస్కరించుకుని గాంధీకి అమెరికాలోని డల్లాస్‌లో తెలుగు ప్రజలు నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా మహాత్మాగాంధీ సూచనలను పాటించాలని తానా మాజీ అధ్యక్షుడు, మహాత్మా గాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఎంజిఎంఎన్‌టి) అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ అన్నారు. డల్లాస్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద తెలుగు సంఘాల ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాల్వ రావు, కో చైర్మన్ కె.తయ్యబ్ కుంద్‌వాలా, మొగిలి షబ్నమ్, డాక్టర్ విశ్వనాథం, పి.గోపాల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

